“ భువి నుండి...

దివికేగిన ప్రభాకరుడు ”

---2---



RNI APTEL/26/A4265

మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి 01 | సంచిక 19 | సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | 02 అక్టోబర్ 2026 - 08 అక్టోబర్ 2026 | పేజీలు : 8 | వెల 5-00

# సూళ్లూరుపేట నియోజకవర్గంలో

# కార్యకర్త కన్నీరు

- అన్ని పార్టీల్లో ఇదే తంతు
- ఓడ దాటే వరకు మల్లన్న ఓడ దాటిన తర్వాత యల్లన్న ఇది ప్రతి కార్యకర్త పరిస్థితి
- అధికార పార్టీలో కార్యకర్తకు పని జరగడం లేదు అన్నది కార్యకర్త ఆవేదన
- ప్రతిపక్ష పార్టీలోనూ కార్యకర్త కు విలువ ఇవ్వడం లేదు అంటూ ప్రతిపక్ష పార్టీకి చెందిన కార్యకర్త ఆందోళన

**సూళ్లూరుపేట నియోజకవర్గంలో పార్టీని అధికారంలోకి తేవడానికి కష్టపడేది కార్యకర్త, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తను మరిచిపోతున్నారు నేతలు.2019 నుంచి 2024 దాకా వైస్సార్సీపీ జెండా మోసిన కార్యకర్తకు నిరాశే మిగిలింది. ఆ నలుగురు కి మాత్రమే అప్పట్టి ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇచ్చారు అన్నది సగటు వైస్సార్సీపీ కార్యకర్త ఆవేదన. నాయుడుపేట మరియు సూళ్లూరుపేట రెండు పట్టణాల్లో భజన పరులు మాజీ ఎమ్మెల్యే చుట్టూ చేరి కార్యకర్త ను దరి చేరనియకుండా అడ్డుకున్నారని, ఈ పరిణామాలు అప్పట్టి ఎమ్మెల్యే గత ఎన్నికల్లో ఓడిపోయారు అన్నది జగమెరిగిన సత్యం కూడా. అహో ఓహో అంటూ అప్పట్టి ఎమ్మెల్యే కొంప ముంచారు భజన పరులు. ప్రస్తుత ఎమ్మెల్యే చుట్టూ కూడా భజన పరులు చేరి ఎమ్మెల్యే కొంప ముంచుతున్నారు అన్నది సగటు తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆవేదన. ఇప్పట్టి ఎమ్మెల్యే మంచి గుణగణాలు కలిగిన మహిళ. కానీ భజన పరులు ఒక ఎత్తు అయితే ఓ ముగ్గురు నుంచి నలుగురు డబ్బా కొట్టే మీడియా ప్రతినిధులు చుట్టూ చేరి ఎమ్మెల్యే కు చెడ్డపేరు తెచ్చి ఎమ్మెల్యే పేరు ప్రఖ్యాతులను మంటగలపుతున్నారు అన్నది తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆవేదన. వివరాల్లోకి వెళ్తే.........**

**ఎడిటర్ (మీతీర్పు) :**

**2014,2019** ఎన్నికల్లో అప్పట్టి ఎమ్మెల్యే ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ను సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఆశీర్వదించారు. 2019 ఎన్నికల్లో అయితే సూళ్లూరుపేట నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రెండో పెద్ద మెజార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచే. మాజీ కిలివేటి సంజీవయ్య మనసు వెన్న. మంచి వ్యక్తి సంజీవయ్య. గొప్ప నాయకుడు కూడా. అయితే సంజీవయ్య చుట్టూ సూళ్లూరుపేట పట్టణంలో ఆ నలుగురు, నాయుడుపేట పట్టణంలో ఆ నలుగురు చేరి సంజీవయ్య ఓటమికి కరకులయ్యారు అన్నది అక్షర సత్యం. అప్పట్లో ఓ సామాన్య కార్యకర్త కిలివేటి సంజీవయ్య ను కలసి మనసు విప్పి మాట్లాడాలి అంటే ఆ నలుగురు అడ్డంగా నిలబడి మా పర్మిషన్ వుంటే మీరు కలవాలి అనే వారు అంట పాపం. వైస్సార్సీపీ కార్యకర్త ను సంజీవయ్య కు దూరం చేసింది ఆ నలుగురు. 2024 ఎన్నికల్లో సంజీవయ్య ఓటమికి పరోక్షంగా సూళ్లూరుపేట ఆ నలుగురు నాయుడుపేట పట్టణంలో ఆ నలుగురు కారకులు. ప్రస్తుత ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కుటుంబం రాజకీయ కుటుంబం. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తండ్రి ఓ సారి ఎమ్మెల్యే, ఓసారి ఎంపీ ఆపై సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కూడా. ఈ నేపథ్యంలో అంతా నెలవల సుబ్రహ్మణ్యం కు తెలుగుదేశం పార్టీ టిక్కెట్ అనుకున్నారు అంతా. తీరా చూస్తే వయసు మీద పడడంతో మాజీ ఎమ్మెల్యే కుమార్తె నెలవల కుమార్తె నెలవల విజయశ్రీ అనుకోకుండా తెలుగుదేశం పార్టీ టికెట్ లాటరీ రూపంలో తగిలింది. నెలవల విజయశ్రీ వృత్తి రీత్యా డాక్టర్ కావడం ఉన్నత విద్యావంతులు కావడంతో సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు అవినీతి అనే రోగానికి చికిత్స చేస్తారని భావించారు. అందుకు అనుగుణంగా ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే అవినీతికి తావులేకుండా పరిపాలన చేస్తూ వచ్చారు. ఒక సం!! గడిచిన తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా అధికారం వచ్చిన సంతోషం తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలకు లేదు అన్నది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆవేదన. ప్రస్తుత ఎమ్మెల్యే పరిపాలనలో ఆ నలుగురు చుట్టూ చేరి అడుగడునా ఎమ్మెల్యే పరిపాలన కు మాయని మచ్చ తెస్తున్నారు. సూళ్లూరుపేట పట్టణంలో ఆ నలుగురు తీరు ఒక్క ఎత్తు అయితే, మీడియాకు చెందిన ఆ నలుగురు తీరు మరో ఎత్తు. ఎక్కడికి వెళ్ళినా ఎమ్మెల్యే పేరు చెప్పి మరి దందాలు దండకాలు చేస్తున్నారు మీడియాకు చెందిన ఆ నలుగురు. ఆ నలుగురు మీడియా ప్రతినిధులు తీరుతో ఎమ్మెల్యే కు తెర వెనుక తీరని నష్టం వాటిల్లింది అన్నది తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు మరియు నాయకులు మరియు సూళ్లూరుపేట సూళ్లూరుపేట పట్టణ ప్రజలు చేస్తున్న ఆరోపణ.నాయుడుపేట పట్టణంలో అయితే ఓ చోట నేత తీరుతో నాయుడుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ పుట్టి మునిగి పోయింది అన్నది జగమెరిగిన సత్యం. ఆ చోట నాయకుడు హడావుడి చేస్తూ అంతా నా ఇష్టం అనే రీతిలో వ్యవహరించడం తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు మదన పడుతున్నారు. ఏది ఏమైనా ఇకనైనా అటు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కానీ, ఇటు ప్రస్తుత ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కానీ కార్యకర్తల గోడును విని, కార్యకర్తలను పట్టించుకోవాలని,కార్యకర్త కు విలువ ఇవ్వాలని సూళ్లూరుపేట నియోజకవర్గం కు చెందిన అధికార తెలుగుదేశం ప్రతిపక్ష వైస్సార్సీపీ కి చెందిన కార్యకర్తలు కోరుతున్నారు.

# ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయాలు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక సమరసత, నాణ్యమైన విద్యను పెంపొందించే దిశగా టీడీపీ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే ప్రాంగణంలో ఐక్యంగా విద్యనభ్యసించేలా 'ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయాల' ఏర్పాటుకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 500 ఇంటిగ్రేటెడ్ గురుకులాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల వివిధ వర్గాల పిల్లల మధ్య చిన్నతనం నుంచే వివక్ష లేని వాతావరణం, సహోద్యోగ భావన పెంపొందుతాయని ప్రభుత్వం భావిస్తోంది.తొలి దశ నిర్మాణాలు మరియు విద్యా వసతులు

ఈ సమగ్ర విద్యా సంస్కరణల్లో భాగంగా, వచ్చే విద్యా సంవత్సరం నాటికి మొదటి విడతలో 25 ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణాన్ని చేపట్టాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఒక్కో గురుకుల ప్రాంగణంలో సుమారు 1,000 నుండి 1,500 మంది విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన విద్యను అందించేలా ప్రణాళికలు



సిద్ధం చేస్తున్నారు. అయితే, ఈ కొత్త విధానం అమలులోకి వచ్చినప్పటికీ, ప్రస్తుతం నడుస్తున్న ఎస్సీ , ఎస్టీ , బీసీ (దీజ) మరియు మైనార్టీ గురుకుల విద్యాలయాలు ఎలాంటి మార్పులు లేకుండా యథాతథంగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం

# వాట్సాప్‌లో క్యాస్ట్ సర్టిఫికేట్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా సేవలను మరింత వేగవంతం, పారదర్శకం చేసే దిశగా 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మరో కీలక విప్లవాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై సచివాలయాలు లేదా మీసేవ కేంద్రాల చుట్టూ తిరిగే పనిలేకుండా నేరుగా మీ మొబైల్ వాట్సాప్ ద్వారానే క్యాస్ట్ (కుల) సర్టిఫికెట్‌ను సులభంగా డౌన్‌లోడ్ చేసుకునే వీలు కల్పించింది. దీని కోసం వినియోగదారులు 95523 00009 అనే అధికారిక వాట్సాప్ నంబర్‌కు అని మెసేజ్ పంపాల్సి ఉంటుంది. ఆ తర్వాత స్క్రీన్‌పై కనిపంచే మెనూ ద్వారా 'సేవలు' (ావతీజఱఎవం) ఆప్షన్‌లోకి వెళ్లి, అందులోని 'రెవెన్యూ సేవలు' విభాగాన్ని ఎంచుకోవాలి. అక్కడ 'రీ ఇష్యూయెన్స్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్' ను సెలెక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది.ఆప్షన్ ఎంచుకున్న అనంతరం మీ ఆధార్ సంఖ్యను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ తో పాటు అవసరమైన ప్రాథమిక వివరాలను అక్కడ సమర్పించాలి. ఆ తర్వాత ప్రభుత్వం నిర్దేశించిన ?40 సర్వీస్ ఛార్జీని వాట్సాప్ యూపీఐ లేదా ఇతర డిజిటల్ పేమెంట్ విధానాల ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. లావాదేవీ విజయవంతం కాగానే మీ డిజిటల్ క్యాస్ట్ సర్టిఫికెట్ తక్షణమే వాట్సాప్‌లోనే పీడీఎఫ్ (ాణఖీ) రూపంలో డౌన్‌లోడ్ అవుతుంది. ఈ విధానం వల్ల సామాన్య ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా డిజిటల్ పాలనలో ఏపీ సరికొత్త మైలురాయిని చేరుకుందని నిపుణులు కొనియాడుతున్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## 108 లైఫ్ సేవియర్ అవార్డుకు కుంట రవి

**వేలేరు :**
అత్యవసర సమయాల్లో సమయ స్ఫూర్తితో స్పందిస్తూ పలువురి ప్రాణాలను కాపాడిన మల్లికుదుర్ల గ్రామానికి చెందిన కుంట రవికి అరుదైన గౌరవం లభించింది. 108 అంబులెన్స్ సేవల్లో ఆయన అం దిస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన తెలంగాణ 108--జీవీకే ఈఎం ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ 108 లైఫ్ సేవియర్ అవార్డుకు ఎంపిక చేసింది.హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య చేతుల మీదుగా కుంట రవి అవార్డును అందుకున్నారు.






అత్యవసర సమాచారం అందిన వెంటనే స్పందించి బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించడం,ప్రాణాపాయ పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు.కుంట రవికి అవార్డు లభించడంపై మల్లికుదుర్ల గ్రామస్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. 108 అంబులెన్స్‌లో విధులు నిర్వహించడం కేవలం ఉద్యోగం కాదని, ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతతో కూడిన సేవ అని పేర్కొన్నారు. ఒక నిండు ప్రాణాన్ని కాపాడటం అంటే ఒక కుటుంబాన్ని నిలబెట్టినట్టేనని, రవి అందిస్తున్న సేవలు ఎంతోమంది కుటుంబాలకు ఆశగా నిలుస్తున్నాయని కొనియాడారు.కుంట రవికి లభించిన ఈ గుర్తింపు 108 సిబ్బందిలో మరింత సేవా స్ఫూర్తిని పెంపొందిస్తుందని గ్రామస్థులు పేర్కొంటూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## శ్రీసిద్ధేశ్వర స్వామి దేవస్థానంలో శని అమావాస్య,శని పాశుపత హోమం

**ప్రజావారధి- :**
జహీరాబాద్‌లోని శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 10వ తేదీ, శనివారం శని అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు ఆలయ అర్చకులు సంగ మేశ్వర స్వామి తెలిపారు.ఆలయ ఈఓ శివరుద్రప్ప ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్ర మాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడిం చారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి స్వామివారి దర్శనానికి భక్తులకు అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11:30 గంటలకు శని పాశు పత హోమం నిర్వహించడంతో పాటు అనంతరం అన్నప్రసాద వితరణ కార్య క్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.శని అమావాస్య సందర్భంగా నిర్వహించే ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు సంగమేశ్వర స్వామి కోరారు.




## విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన

**జహీరాబాద్:**
హోతి-కె కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం జహీరా బాద్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ రాజేందర్‌రెడ్డి మాట్లా డుతూ.. ఓటీపీ, పిన్, సీవీవీ, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ చెప్పొద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని జాగ్రత్తగా పంచుకోవాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం అందించాలని సూచించారు.



## విద్యుత్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ**

**జహీరాబాద్:**
నియోజకవర్గం పరిధిలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని జహీరా బాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పేర్కొన్నారు.ప్రస్తుతం రైతులకు వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరాలో లో - వోల్టేజ్ సమస్య తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని అలాగే త్రీ ఫేజ్ కరెంట్ కనీసం ఆరు గంటలు కూడా సరిగ్గా వదలడం లేదని ఆయన పేర్కొన్నారు దీంతో వ్యవసాయ మోటార్లు సక్రమంగా పనిచేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అదేవిధంగా ఈ సీజన్‌లో సరైన సమయంలో వర్షాలు పడకపోవడంతో పంటల సాగు, ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతోందని తట్టు నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే రైతులు ఆందోళనలో ఉన్నారని, మరోవైపు విద్యుత్ సమస్యలు వారి ఇబ్బందులను మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని లో -వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు అవసరమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలు సరిగా పండక నష్టపోయే రైతులను ప్రభుత్వం గుర్తించి, తగిన విధంగా ఆదుకోవాలని కోరారు.రైతులకు అవసరమైన విద్యుత్, సాగునీరు, వర్షాభావ పరిస్థితులకు సంబంధించిన సహాయక చర్యలను వేగంగా చేపట్టి, రైతులకు భరోసా కల్పించాలని తట్టు నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



## నాగారంలో విజయవంతంగా వికసిత్ భారత్ జ్యోతి సంకల్ప యాత్ర

**కీసర :**
మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాగారం డివిజన్‌లోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో వికసిత్ భారత్ జ్యోతి సంకల్ప యాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సుమారు వెయ్యి మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజర య్యారు.ఈ సందర్భంగా తెలంగాణ సంఘటన మంత్రి మధుకర్‌జీ మాట్లాడుతూ.. 2047 నాటికి భారత్‌ను వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా నిలపాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మోదీ పాలనలో ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాక్, సర్జికల్ స్ట్రైక్, నోట్ల రద్దు, రామజన్మభూమి, పౌరసత్వ సవరణ చట్టం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు.దేశ అభివృద్ధిలో భాగంగా జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లు,విమా నాశ్రయాల నిర్మాణం, అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని సూచించారు. పార్టీ నియమాలను ఉల్లంఘించకుండా బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నాగారం









డివిజన్‌లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం సమిష్టిగా పనిచేస్తూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తోందని, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశ సేవ కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. బీజేపీలో చేరడం అంటే భారతమాతకు సేవ చేయడమేనని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, జిల్లా ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. సుదర్శన్ రెడ్డి, శోభారెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుమల రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు అమరం మోహన్ రెడ్డి, గోనె శ్రీనివాస్, బి.టి. లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు ఘనపురం శ్యాంసుందర్ శర్మ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి, నాగారం డివిజన్ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు,.జిల్లా పదాధికారులు,డివిజన్ అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, నాగారం డివిజన్ పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి

**జహీరాబాద్‌లో టీయూడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం**

**ప్రజా వారధి**
:జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో జర్నలిస్టులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు.టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్నాని మారుతి సాగర్ పిలుపు మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద 'పోస్ట్‌కార్డు ఉద్యమం' నిర్వహిం చారు.నియోజకవర్గంలోని పలువురు జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్య లు,డిమాండ్లను పోస్టుకార్డులపై రాసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపించారు.అక్రిడిటేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నగదు రహిత వైద్య కార్డులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈహెచ్‌ఎస్ స్థానంలో ఈజేహెచ్‌ఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే విధి నిర్వహణలో జర్నలిస్టుల ఆరోగ్యం, ప్రాణాలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మహాత్మాగాంధీ విగ్రహం నుంచి జహీరాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం వరకు జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనం తరం పోస్టుకార్డులను పోస్టుబాక్స్‌లో వేశారు.జర్నలిస్టుల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, అయూబ్ ఖాన్, అంజన్న, రచన్న, హరికృష్ణ, కరీం, బస్వరాజ్, ఫయాజ్, నెమతుల్లా, సలీం, సంజీవ్ కుమార్, మల్లన్న, ప్రవీణ్ కుమార్, సత్తార్, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## దేవేందర్ గుప్తా జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**నిజాంపేట్ :**
సీనియర్ జర్నలిస్ట్,జర్నలిస్ట్ కాలనీ ఉపాధ్యక్షుడు ముక్క దేవేందర్ గుప్తా జన్మదినం సందర్భంగా బుధవారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, జర్నలిస్టులు,దేవస్థాన కమిటీ సభ్యుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించి దేవేందర్ గుప్తాకు శు భాకాంక్షలు తెలిపారు.ముందుగా థర్డ్ బండ్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో దేవేందర్ గుప్తా, ఆయన సతీమణి అనురాధ గుప్తా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమలపాకులతో చేసిన ఆరని సమర్పించారు. ఆలయ పూజారి స్వామివారి ఆశీస్సులు అందజేశారు.అనంతరం నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రాకేష్ పంతులు దేవేందర్ గుప్తాకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దేవస్థానం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గోవిందరావు, భవ్య టీవీ కేవీవీ సత్యనారాయణ, వెంకట్రావు, బంటి తదితరులు దేవేందర్ గుప్తాను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.జన్మదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పలువురు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు దేవేందర్ గుప్తాకు శుభాకాంక్షలు తెలిపారు.







## ఆదర్శ్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**-కాలనీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం:ఎమ్మెల్యే బండారి**

**ఉప్పల్ :**
చిలకనగర్ డివిజన్ పరిధిలోని ఆదర్శ్‌నగర్ కాలనీ రోడ్ నంబర్ 12లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ ప్రాంతంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశిస్తామని తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, శనిగరం తిరుమలేష్, ఫోటోల రాజు, పల్లె రాములు, బాబు, జనార్దన్, మధు నాయక్, నరేష్, శివరాం, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



మీతీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# “ భువి నుండి... దివికేగిన ప్రభాకరుడు ”

**పేదల వైద్యుడు.. సేవకు చిరునామా**

**వైద్యుడిగా సేవ చేశాడు...**

**ప్రజానాయకుడిగా సేవ చేశాడు...**

**పేదవాడి కన్నీరు తుడిచాడు...**

**చివరి శ్వాస వరకు తన వృత్తి ధర్మాన్ని కాపాడాడు...**

**కానీ ఆయన చేసిన సేవల జ్ఞాపకాలు మాత్రం మిగిలిపోయాయి..**

**ప్రభాకర్ నాయుడు జీవిత గాధ పై మీతీర్పు..ప్రత్యేక కథనం...**



ప్రభాకర్ నాయుడు, ఫైల్ ఫోటో.



కుటుంబ సభ్యులతో ప్రభాకర్ నాయుడు

**కావలి (మీతీర్పు):** డబ్బు ఉన్నవాడికే వైద్యం కాదు... దిక్కులేని పేదవాడికీ అదే ప్రేమ, అదే ఆప్యాయత. చివరి శ్వాస వరకు చేతిలో స్టెతస్కోప్...
చివరి క్షణం వరకు రోగి గురించే ఆలోచన...అలా వైద్య వృత్తినే జీవిత ధ్యేయంగా మార్చుకుని, కావలి ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ వైద్యుడు నీలిశెట్టి ప్రభాకర్ నాయుడు (89) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, వైద్యులు, అభిమానులు సందర్శించి నివాళులర్పించారు.

### కుటుంబ నేపథ్యం... విద్యా...

1938 జూన్ 15న అనంతపురం జిల్లా ధర్మవరం ప్రాంతానికి చెందిన సామాన్య కుటుంబంలో నీలిశెట్టి సంచుడప్ప, గౌరమ్మ దంపతులకు మొదటి సంతానంగా ప్రభాకర్ నాయుడు జన్మించారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన 1980లో కావలి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి కావలి ప్రజలతో ఆయనకు ఏర్పడిన అనుబంధం వైద్యుడు--రోగి సంబంధాన్ని దాటి కుటుంబ అనుబంధంగా మారింది. ఆయన చేతి వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం, రోగుల పట్ల చూపిన ఆప్యాయతతో హస్తవాసి కలిగిన వైద్యుడు గా పేరు తెచ్చుకున్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో ప్రభాకర్ నాయుడు



.నందమూరి తారక రామారావుని సన్మానిస్తున్న ప్రభాకర్ నాయుడు

### అలుపెరగని వైద్య సేవలు....

ప్రభాకర్ నాయుడు వైద్య వృత్తికి చూపిన అంకితభావం అసాధారణం. రోజుకు దాదాపు 20 గంటల వరకు విధులు నిర్వహించిన ప్రభుత్వ వైద్యుడిగా ఆయన సేవలు కావలిలో ప్రత్యేక గుర్తింపు పొందాయి. అలుపెరగని శ్రామికుడిగా నిరంతరం వైద్య సేవలు అందిస్తూ, ఒక లక్షకు పైగా ఆపరేషన్లు నిర్వహించిన వైద్యుడిగా ప్రత్యేక గుర్తింపు పొందడం ఆయన సేవా జీవితంలో అరుదైన ఘనతగా నిలిచింది. ప్రభుత్వ ఉద్యోగం నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత కూడా పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో తన వైద్యశాలలో కార్పొరేట్ ఆసుపత్రుల సహకారంతో అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందులు,
పేదల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ డబ్బు లేకపోయినా వైద్యం అందుతుంది అనే నమ్మకాన్ని పేద ప్రజల్లో కల్పించారు.ఆయన సేవలకు గుర్తింపుగా కావలి శాఖ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనానికి డాక్టర్ ప్రభాకర్ నాయుడు పేరు పెట్టడం ఆయనకు లభించిన గౌరవానికి నిదర్శనం.

### కుటుంబానికీ వైద్య సేవల వారసత్వం

ప్రభాకర్ నాయుడు తన క్లాస్‌మేట్ అయినా జిల్లా వైద్యాధికారిణి గా పనిచేసిన డాక్టర్ గురుదేవిని 1962లో వివాహం చేసుకున్నారు. వీరికి డాక్టర్ భవాని, దీప, రాజా ముగ్గురు సంతానం. అనంతరం అనివార్య కారణాలవల్ల గంగాధరమ్మను వివాహం చేసుకోగా, వీరికి డాక్టర్ శివకుమార్, డాక్టర్ శ్రీకాంత్ సంతానం. ఆయన కుటుంబంలోని కొందరు వైద్యులుగా, మరికొందరు ఇంజనీర్లుగా తమ తమ రంగాల్లో కొనసాగుతున్నారు.

### వైద్యుడి నుంచి ప్రజానాయకుడిగా...

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు పిలుపుతో 1985లో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీల పాత్ర పోషించారు. 1987లో జరిగిన మున్సిపల్ ప్రత్యక్ష ఎన్నికల్లో కావలి మున్సిపల్ చైర్మన్‌గా ఘన విజయం సాధించారు. ఆయన హయాంలో కావలి పట్టణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత లభించింది. సుదీర్ఘ ప్రజా సేవ కారణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవని, జిల్లాలోని పలువురు రాజకీయ ప్రముఖులు ఆయనను గౌరవించేవారని ఆయన సన్నిహితులు గుర్తుచేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యుడిగానూ కొనసాగారు.
రోగి కన్నీరు తుడవడమే నా వైద్యం” అన్నట్టుగా.. చివరి శ్వాస వరకు వైద్య వృత్తికే అంకితం చేశారు.



నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, పలువురు నాయకులు.



అంత్రమయాత్ర శకటం



అంతిమయాత్రలోజనసంద్రంగా మారిన కావలి

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# ఏడుకొండల నుంచి కాశీ దాకా... సేవా సందేశమే బాటగా... సంకల్ప యాత్రకు కావలిలో ఘన స్వాగతం..



బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కావలి (మీతీర్పు ):** ప్రధానమంత్రిగా ప్రజా జీవితంలో 25 సంవత్సరాల సేవలను పురస్కరించుకుని తిరుపతి నుంచి కాశీ (వారణాసి) వరకు చేపట్టిన 'సేవా సంకల్ప్ యాత్ర' బైక్ ర్యాలీ కావలి పట్టణానికి గురువారం చేరుకుంది. పట్టణంలోని నావీఖ కళ్యాణ మండపం వద్ద ఎమ్మెల్యే డీవీ,కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు యాత్రకు కావలిలో ఆత్మీయ స్వాగతం పలికారు. యాత్రికుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ ఎమ్మెల్యే బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



బైక్ ర్యాలీ నడుపుతున్న ఎమ్మెల్యే

నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న పాలనకు మద్దతుగా, మోదీ 25 ఏళ్ల ప్రజా సేవలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ యాత్ర చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు.

యాత్రలో తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ , కూటమికి చెందిన 25 మంది ప్రతినిధులు బైకర్లుగా పాల్గొంటున్నారని తెలిపారు. అనేక ప్రాంతాలను దాటుకుంటూ సాగుతున్న ఈ యాత్ర అక్టోబర్ 8, 2026 నాటికి కాశీ (వారణాసి) చేరుకోనుందన్నారు.తిరుపతి నుంచి మొదలైన ఈ యాత్ర కేవలం దూరాన్ని అధిగమించే ప్రయాణం కాదని, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను చాటే సందేశ యాత్రగా పేర్కొన్నారు.ఈ ప్రయాణం విజయవంతంగా పూర్తికావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల ఉక్కుపాదం

## కొత్తూరులో విస్తృతంగా కార్డెన్ సెర్చ్..

**కావలి ( మీతీర్పు ):** బోగోలు మండలం కొత్తూరు గ్రామంలో నెల్లూరు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ విస్తృత తనిఖీలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి అక్రమ రవాణా, అనుమానాస్పద కదలికలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

కావలి రూరల్ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్సైలు రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, మహేంద్రతో పాటు భారీగా పోలీస్ సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

గ్రామంలోని పలు ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను పోలీసులు పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన 20 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను తనిఖీ చేసి, వాహనాల పత్రాలను పరిశీలించారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

అదేవిధంగా రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ప్రయాణాల్లో వేగం కంటే ప్రాణాల రక్షణే ముఖ్యమని పోలీసులు స్పష్టం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రతా భావం పెంపొందించేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ అధికారులు తెలిపారు.

# విద్యా కమిటీ ఎన్నికా..? వర్గపోరాటానికి వేదికా..?

**పాఠశాల ప్రాంగణంలోనే పరస్పర సవాళ్లు.. తోపులాట.. పోలీసుల జోక్యం**

**ఎన్నికల నిర్వహణపై అభ్యంతరాలు.. అధికారుల తీరుపై నినాదాలు....**



తెలుగు తమ్ముళ్ల ఘర్షణలు

పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన పాఠశాల ప్రాంగణం.. విద్యా కమిటీ ఎన్నికల సందర్భంగా రాజకీయ వర్గపోరాటానికి వేదికగా గురువారం దగదర్తిలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు మాలేపాటి వర్గీయులు, ఎమ్మెల్యే వర్గీయుల మధ్య పోటీ నెలకొంది.

పాఠశాల కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఇరు వర్గీయుల మధ్య పోటీ తీవ్రతరం కావడంతో ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి ముందే ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కావలి రూరల్ సీఐ ఏ. రాజేశ్వరరావు, ఎస్సైలు తిరుమలరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మహేంద్రతో పాటు స్పెషల్ పార్టీ సిబ్బందిని పాఠశాల వద్ద మోహరించారు.

వడ్డే శ్రీకాంత్, వడ్డే వినయ్, పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో ఒక వర్గం పాఠశాల వద్దకు చేరుకోగా.. మాలేపాటి లోకేష్, కంచర్ల సునీల్ ఆధ్వర్యంలో మరో వర్గం పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుంది. ఎన్నిక ప్రారంభ సమయంలోనే ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి పరస్పరం సవాళ్లు విసురుకున్నట్లు సమాచారం. పరిస్థితి తోపులాటకు దారితీయడంతో పోలీసులు అప్రమత్తమై ఇరువర్గాలను చెదరగొట్టి కొంతదూరం పంపించారు.



సద్ది చెప్పి పంపిస్తున్న పోలీసులు

డీఎస్పీ పర్యవేక్షణలో ఎన్నిక
విషయం తెలుసుకున్న కావలి డీఎస్పీ రమణకుమార్ అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఎన్నిక పూర్తయ్యే వరకు అక్కడే ఉండి పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు. మరోవైపు విద్యాశాఖ అధికారులు ఎంఈఓ భాస్కర్, అకాడమిక్ కోఆర్డినేటర్ సుధీర్‌బాబు ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

అయితే ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరగడం లేదంటూ వడ్డే శ్రీకాంత్, వడ్డే వినయ్ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో అధికారులతో వాగ్వాదానికి దిగడంతో పాటు డీఎస్పీ, ఎంఈఓలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్లు సమాచారం.

విద్యార్థుల భవిష్యత్తు, పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతుల కోసం పనిచేయాల్సిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు.. వ్యక్తిగత, వర్గ ప్రయోజనాలకు వేదికగా మారితే దాని ప్రభావం చివరకు విద్యార్థులపైనే పడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

విద్యా కమిటీ ఎన్నికలు వర్గపోరాటాలకు కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి ఉపయోగపడాలన్నదే తల్లిదండ్రులు, విద్యార్థుల కోరుతున్నారు.

# మానవతను మంటకలిపిన హత్యకుట్ర....

**అప్పు బంధం.. బంగారం కోసం ఆశ... యూట్యూబ్లో నేర పాఠాలు.. చివరకు కటకటాల్లోకి ఇద్దరు మహిళలు..**

**నాటి రోజుల్లో పెద్దలకు గౌరవం.. చిన్నలకు ఆప్యాయత..**

**ఇంటి ముందు మనిషి కనిపిస్తే పలకరింపు.. కష్టాల్లో ఉన్నాడంటే చేయూత.. మానవ సంబంధాలకు విలువ ఉండేది.. మాటకు మర్యాద ఉండేది..**

**కానీ నేడు క్షణికావేశం.. ఆర్థిక ఇబ్బందులు.. అత్యాశ.. ప్రతీకారం.. వీటికి తోడు నేరాన్ని నేర్చుకునే మార్గాలు అందుబాటులోకి రావడంతో ఆడది... ఆడదానికే శత్రువు అన్న పెద్దలు సామెత... నిజం చేసి మనిషి మనిషినే అంతమొందించే దుస్థితి నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని తుఫాన్‌నగర్‌లో వృద్ధురాలు పంగులూరు విజయలక్ష్మి హత్య కేసు ఉదాహరణగా నిలిచింది.**

**కావలి (మీతీర్పు):** కావలి పట్టణంలో వరుసగా చోటుచేసుకుంటున్న నేర ఘటనలు ప్రజల్లో భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళ మెడలో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు చైన్ లాక్కెళ్లిన ఘటన మరువకముందే.. తుఫాన్‌నగర్‌లో (65) ఏళ్ల మహిళ అనుమానాస్పద మృతి చెందడం కలకలం రేపింది. కేసు నమోదు చేసిన రెండో పట్ట పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి ముద్దాయిలను పట్టుకున్నారు. ఈ మేరకు సోమవారం కావలి డిఎస్పి వి. వి. రమణ కుమార్ వివరాలు వెల్లడించారు.

తుఫాన్ నగర్ లో నివాసం ఉంటున్న షేక్ షబ్నా తన అవసరాల కోసం విజయలక్ష్మి వద్ద ఐదు రూపాయల వడ్డీకి డబ్బులు తీసుకునేది. బంగారు వస్తువులు ఓ ఫైనాన్స్ సంస్థలో తాకట్టులో ఉండగా మృతురాలు విజయలక్ష్మి వాటిని విడిపించినట్లు తెలిపారు. తాను ఇచ్చిన అప్పు, వడ్డీకి సరిపడే విధంగా ఆ బంగారు వస్తువులను విజయలక్ష్మి తన వద్దే ఉంచుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో తన బంగారం తిరిగి పొందాలనే ఆలోచన షేక్ షబ్నాలో బలపడిందని.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తన స్నేహితురాలు బిట్రగుంటకు చెందిన జ్యోతితో కలిసి విజయలక్ష్మిని హత్య చేసి బంగారం తీసుకోవాలని పథకం వేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.



హత్యకు గురి అయిన విజయలక్ష్మి ఫైల్ ఫోటో

**యూట్యూబ్‌లో వారం రోజులపాటు నేర పాఠాలు!**

ఒకవైపు మానవత్వం కోసం ప్రపంచం ఎన్నో ఉద్యమాలు చేస్తుంటే.. మరోవైపు కొందరు నేరాలకు మార్గాలు వెతుక్కోవడం హత్య ఎలా చేయాలి.. నేరం అనంతరం సాక్ష్యాలను ఎలా తారుమారు చేయాలి.. అనే అంశాలను ఇద్దరూ యూట్యూబ్ ద్వారా తెలుసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఒకటవ తేదీన పట్టణంలోని ఓ మెడికల్ దుకాణంలో బ్లౌజులు కొనుగోలు చేసిన అనంతరం ఇద్దరూ విజయలక్ష్మి ఇంటికి వెళ్లి దాహంగా ఉంది తాగేందుకు నీళ్లు కావాలని అడగగా వంట గదిలోకి వెళ్ళింది షేక్ షబ్నా విజయలక్ష్మిని కిందకి తో చేసి గొంతు నులిమి చంపేసింది.

ఆ సమయంలో జ్యోతి, విజయలక్ష్మి కాళ్ళను బలవంతంగా పట్టుకొని మృతి చెందిందా లేదా అని ఇద్దరికీ నిర్ధారణ కాకపోవడంతో ముఖంపై దిండు పెట్టి అదిమేసి హత్య చేశారు. సమాచారం తెలుసుకున్న రెండో పట్టణ ఇన్చార్జి సీఐ రంగనాథ్ గౌడ్, ఎస్ఐలు సుమన్,గోపి, వెంకటేశ్వర్లు, విచారణ చేపట్టి చాకచక్యంగా మృతురాలి ఫోను, నిందితులు స్కూటీపై పలుచోట్ల తిరిగిన ప్రదేశాల్లో సిసి కెమెరాల దృశ్యాలు ఆధారంగా ఇద్దరు మహిళా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించిన తామే నేరం చేసామని అంగీకరించడంతో వారి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని తెలిపారు. నేరాన్ని అరికట్టడం ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అవుతుందన్నారు.



నిందితులను అరెస్ట్ చేసి వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు

**- ఎస్ఐఆర్ పెండింగ్ నోటీసులు, విచారణలు వేగవంతం చేయాలి**

**- ప్రతి క్లెయిమ్, అభ్యంతరంపై ఎస్ఓపీ ప్రకారం చర్యలు: కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి:**




అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఓటరు జాబితాలో స్థానం కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఎస్ఐఆర్--2026లో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండులతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎస్ఓపీ ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి అవసరమైన పత్రాలు, వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. నోటీసులు అందుకున్న అర్హులైన ఓటర్లు అవసరమైన పత్రాలు సమర్పించేలా బూత్ లెవల్ ఏజెంట్లు సహకరించాలని సూచించారు. అర్హుడైన ఒక్క ఓటరు కూడా జాబితాలో చోటు కోల్పోకుండా, అనర్హులకు అవకాశం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ :**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆనంద్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ వైద్య సేవలు, ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలు,ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక వసతులు, ప్రజారోగ్య సమస్యలపై ఇరువురు చర్చించారు. నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.వైద్య రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు.

# రెండు నెలల్లో అర్హులందరికీ జీవో.76పట్టాల పంపిణీ.....

- **ఆరు ప్రత్యేక బృందాలతో సర్వే ప్రారంభమైంది**
- **అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పట్టాలు అందిస్తాం**
- **కొత్తగూడెంలో రూ.1.99కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించాం**
- **నగర ప్రజలకు సకల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం**
- **కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం :**






పట్టణ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న జీవో.76 పట్టాల మంజూరు ప్రక్రియ వేగంగా జరుగుతోందని, రెండు నెలల్లోనే అర్హులైన లబ్ధిదారులందరికీ అందజేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు తెలిపారు. కొత్తగూడెం నగర పరిధిలోని 12, 14, 25, 49 డివిజన్లలో రూ.169 లక్షల వ్యంతో నిర్మించనున్న రోడ్లు, డ్రైన్లు, బతుకమ్మ ఘాట్ తదితర అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే 29వ డివిజన్లో రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లలో నిర్వహిం చిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. మూడో విడతలో భాగంగా జీవో.76 కింద పట్టణంలో 2,241 దరఖాస్తులు అందాయని, అందులో 1,420 దరఖాస్తుల విచారణ ఇప్పటికే పూర్తయిందని వెల్లడించారు. వీటిలో 150 పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. మిగిలిన 821 దరఖాస్తుల పరిశీలన కోసం ఆరుగురు తహసీల్దార్ల నేతృత్వంలో ఆరు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి సర్వే ప్రారంభించాయని చెప్పారు. రాబోయే రెండు నెలల వ్యవధిలోనే పూర్తి స్థాయి విచారణ ముగించి ప్రతి దరఖాస్తుదారుడికీ పట్టాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేదని, ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, డివిజన్ల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. శంకుస్థాపనలు పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, కార్పొరేటర్లు సుధాకర్ రాజు, బోయిన విజయ్ కుమార్, మంద నాగలక్ష్మి, వై శంకర్, స్థానిక నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గోపి కృష్ణ, గుత్తుల శ్రీనివాస్, యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, భవాని ప్రసాద్, సాంబి రెడ్డి, వాడె రాములు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల స్వరూపం మార్చేందుకే విలేజ్ హెల్త్ క్లినిక్: ఎమ్మెల్యే

**కావలి (మీతీర్పు ):**

పల్లె ప్రాంతాలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కావలి ఎమ్మెల్యే డీవీ,కృష్ణారెడ్డి అన్నారు. బోగోలు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు గ్రామస్థాయిలోనే మెరుగైన ప్రాథమిక వైద్యం అందించేందుకు హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బోగోలు మండలంలో 14 క్లినిక్‌లు, రాష్ట్రవ్యాప్తంగా 1,800కు పైగా క్లినిక్‌లు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు.

బోగోలు మండల తాగునీటి సమస్యకు రూ.9 కోట్లతో శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు వెల్లడించారు. జువ్వలదిన్నె హార్బర్ అభివృద్ధి, మత్స్యకారులకు 60 శాతం సబ్సిడీతో బోట్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు రెండో పంటకు నీరందేలా చర్యలు తీసుకోవడంతో నియోజకవర్గ రైతులు సుమారు రూ.700 కోట్లు ఆర్జించడం సంతోషంగా ఉందన్నారు. బోగోలు రైల్వే స్టేషన్‌లోని 23 లూప్ లైన్లను వినియోగిస్తే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే.

ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో, డిప్యూటీ డీఎంహెచ్‌వో, పంచాయతీరాజ్ ఎస్సీ, మండల తహసీల్దార్, ఎంపీడీవో, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు చిలకపాడు వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, లేలపల్లి సుధీర్‌కుమార్, ఐటీడీపీ అధ్యక్షులు సంజయ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సయ్యద్ శుభాని భాష తదితరులు పాల్గొన్నారు.

# కొండ బిట్రగుంటలో ఘనంగా వరుణ జపం, వరుణ యాగం

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**కావలి (మీతీర్పు):**

బోగోల మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మంగళవారం వరుణ జపం, వరుణ యాగం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ, దేవస్థాన చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య వరుణ దేవునికి జపాలు, యాగ క్రతువులు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు. యాగ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



వరుణ యాగం చేస్తున్న వేద పండితులు.

# నకిలీ పత్రాలతో భూదందా

**-ఐదుగురు నిందితుల అరెస్టు**

**-కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**

**మీడియాకు వివరాలు వెల్లడించిన ఎసిపి చక్రపాణి**

**కీసర :**

నకిలీ పత్రాలను సృష్టించి కోట్ల విలువ చేసే భూములను విక్రయిస్తున్నముఠాగుట్టు రట్టు చేసిన ఘటన మేడ్చల్ --మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జవహర్ నగర్ ఎసిపి చక్రపాణి తెలిపారు.కీసర పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.నగరంలోని విద్యానగర్ కు చెందిన పదవీ విరమణ చేసిన ఉద్యోగి తోటరెడ్డి వెంకట్ రెడ్డి(78) చీర్యాలలోని సర్వే నెం. 94లో గల 18.19 గంటల భూమిని ఆయన 1982లో కొనుగోలు చేశారు.ఆయన 2024వ సంవత్సరంలో ఆ భూమిని వెళ్లి చూడగా అక్కడ ఫెన్సింగ్ వేస్తుండడాన్ని గమనించిన తోటరెడ్డి వెంకట్ రెడ్డికి అనుమానం వచ్చి




ఆరా తీయగా, తన భూమి వేరే వాళ్ల పేరు మీద రిజిస్ట్రేషన్ అయినట్లు గుర్తించారు. దీంతో ఆయన సమీపంలోని కీసర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై విచారించిన పోలీసులు సయ్యద్ అఫ్జల్ అనే వ్యక్తి 1988లోనే వెంకట్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్ పేర్లతో మారేడ్ పల్లిలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో నకిలీ ఫోటోలు, సంతకాలు, వేలిముద్రాలను ఫోర్జరీ చేసి నకిలీ జిపిఎ పత్రాలను సృష్టించారు. నకిలీ జిపిఎ పత్రాల ఆధారంగా చీర్యాలలోని సర్వే నెం. 94లోని ప్లాట్లు 21, 28, 38, 59, 129,145లను నిందితులు విక్రయించినట్లు పోలీసులు తెలిపారు. ఈ అక్రమాలకు పాల్పడుతున్న నిందితుల్లో ప్రధాన నిందితుడు బసరికారి శ్రీనివాస్ రావుతో సహా బార్లపాటి ఆనంద్, బొర్రా వెంకటేష్, మిర్ సాదిక్ అలీ, రామిడి సత్తిరెడ్డిలను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.అంతేకాకుండా ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న మరో నలుగురు వ్యక్తులు సాక్షి సంతకాలు పెట్టి డబ్బులు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరితో పాటు మధ్యవర్తులుగా తటాకం నారాయణశర్మ, జూపల్లి రవీందర్ వ్యవహరించారని, వారి కోసం గాలింపులు చర్యలు చేపట్టినట్లు జవహర్ నగర్ ఎసిపి చక్రపాణి తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరి పాత్ర ఉందనే అంశంపై దర్యాపు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఆస్తులు కొనుగోలు లేదా రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు సంబంధిత భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. తెలియని వ్యక్తులు అందించే పత్రాలను ఎట్టి పరిస్థితిలోనూ నమ్మి ఆస్తి లావాదేవీలను నిర్వహించవద్దని హెచ్చరించారు.

# మూసీ భూసేకరణపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే బండారి భేటీ

**-భూ యజమానులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి**

**ఉప్పల్ :**



మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు పరిధిలో భూసేకరణ, ల్యాండ్ పూలింగ్, భూ యజమానులకు కల్పించాల్సిన ప్రయోజనాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూ యజమానులు, రైతులు, బాధితుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ఏరియాలో ల్యాండ్ పూలింగ్ అమలుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 240, తేదీ 19-09-2026లోని నిబంధనలపై ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించారు. ప్రాజెక్టు పరిధిలో పట్టా భూములు, బఫర్ ఏరియా, నదీ గర్భం, ఎఫ్‌టీఎల్, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు తదితర రకాల భూములు ఉన్నందున ఆయా భూ యజమానులు, రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.భూ యజమానులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు లేదా అభివృద్ధి చేయదగిన భూమి కేటాయింపు, ల్యాండ్ పూలింగ్‌లో వాటా, పరిహారం, స్టాంప్ డ్యూటీ తదితర అంశాల్లో స్పష్టత కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. భూ యజమానులకు 1,400 చదరపు గజాల మేరకు ప్రయోజనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతాప సింగారం ప్రాంతంలో 1,750 చదరపు గజాలు ఇస్తున్నట్లు ప్రస్తావిస్తూ, అదే తరహాలో 60:40 నిష్పత్తి ప్రకారం భూ యజమానులకు ప్రయోజనం కల్పించాలని కోరారు.మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, భూ యజమానులు, రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ భూసేకరణ ప్రక్రియను న్యాయబద్ధంగా, పారదర్శకంగా చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. బాధితులకు నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించి, వారి సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసులు, విచారణలు పండుగకు ముందే పూర్తి చేయాలి : ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి

**అన్ని రికార్డులను రీకన్సైల్ చేసి నిర్ణీత**

**కాలపట్టికను తప్పనిసరిగా పాటించాలి**

**ఎక్కువ తొలగింపులు, చేర్పులు నమోదైన**

**పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేకంగా పరిశీలించాలి**

**ప్రతి క్లెయిమ్, అభ్యంతరంపై ఎస్ఓపీ ప్రకారం చర్యలు చేపట్టాలి**

**రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి మినిట్స్ నమోదు చేయాలి**

**పెద్దపల్లి ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కోయ**

**శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి సమీక్ష**



పెద్దపల్లి :
ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను పండుగకు ముందే పూర్తి చేయాలని, నిర్ణీత కాలపట్టికను ఖచ్చితంగా పాటించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి అధికారులను ఆదేశించారు.

సోమవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై అధికారులతో ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులు చాలా మంచి పని చేస్తున్నారని అభినందించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను పండుగకు ముందే పూర్తి చేయాలని సూచించారు. పండుగ సమయంలో సిబ్బందికి విధుల నిర్వహణలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున, అప్పటిలోగా పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అన్ని రికార్డులను రీకన్సైల్ చేయాలి

ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను తప్పనిసరిగా రీకన్సైల్ చేయాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. ప్రతి చిన్న క్లెయిమ్, అభ్యంతరంపై కూడా నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్ణీత గడువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అధిగమించకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ నెల చివరి వారంలో మరోసారి జిల్లాను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియలో పనుల పురోగతిని పరిశీలిస్తామని తెలిపారు.

ఎక్కువ తొలగింపులు, చేర్పులున్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

ఏయే పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో ఓటర్ల తొలగింపులు, చేర్పులు నమోదయ్యాయో గుర్తించి, ఆయా పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలని బి. బాల మాయాదేవి అధికారులను ఆదేశించారు. సంబంధిత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చోట్ల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీలతో అన్ని స్థాయిల్లో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ సూచించారు. ప్రతి సమావేశానికి సంబంధించిన మినిట్స్ కాపీలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేసి భద్రపరచాలని తెలిపారు.

అర్హులైన ఓటర్లను గుర్తించి తుది నివేదికలో పొందుపరుస్తున్నాం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన అన్ని అనామలీలు, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన పత్రాలు, వివరాలను పరిశీలించి తుది నివేదికలో పొందుపరుస్తున్నామని వివరించారు.

ప్రస్తుతం బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నుంచి అవసరమైన పత్రాలను సేకరిస్తున్నారని తెలిపారు. పత్రాలు అందుబాటులో లేని సందర్భాల్లో కూడా ఓటరు అర్హత కలిగి ఉన్నట్లయితే, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన ఇతర పత్రాలను సమర్పించేలా వారికి సహకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

18 సంవత్సరాలు పూర్తిచేసుకునే వారి నుంచి ఫారం-6 దరఖాస్తుల స్వీకరణ

ఇంటింటి సర్వే సందర్భంగా 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే అర్హులైన యువత నుంచి ఫారం-6 దరఖాస్తులను సేకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

బీఎల్ఓల సంప్రదింపు వివరాలను ఓటర్లకు విస్తృతంగా తెలియజేశామని, ఓటర్లు తమ సందేహాలు, దరఖాస్తులు, అవసరమైన పత్రాల సమర్పణకు సంబంధించి బీఎల్ఓలను సంప్రదించేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

మున్సిపల్ ప్రాంతాల్లో వార్డు అధికారులు, ఇతర సిబ్బంది భాగస్వామ్యం

మున్సిపల్ ప్రాంతాల్లో ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వార్డు అధికారులు, ఇతర సిబ్బంది కూడా కార్యక్రమంలో భాగస్వాములై పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బీఎల్ఓలకు అవసరమైన సహకారం అందిస్తూ, ఇంటింటి సర్వే, పత్రాల సేకరణ, ఓటర్ల సందేహాల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో సహకరిస్తున్నారని వివరించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశలో నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా పనులు చేపట్టాలని, అర్హులైన ఓటర్ల వివరాలు తుది జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయాదేవి సూచించారు.

సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, సంబంధిత ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, బీఎల్ఓలు, మున్సిపల్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 9న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి :
జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 9వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

KK Enterprises సంస్థలో మొత్తం 40 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఇందులో సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్లు 10 పోస్టులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ 30 పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాల పని ప్రదేశం పెద్దపల్లి ప్రాంతంలో ఉంటుందని పేర్కొన్నారు.

సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్ పోస్టులకు మెకానికల్/ఎలక్ట్రికల్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన పురుష అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.15,000 వేతనం అందజేస్తారని తెలిపారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ పోస్టులకు ఎస్ఎస్‌సీ/ఇంటర్/డిగ్రీ/ఎంబీఏ విద్యార్హతలు కలిగిన పురుషులు, మహిళలు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.20,000 వేతనం అందజేస్తారని జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు.

ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 9వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్, విద్యార్హతల జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువీకరణ పత్రం (ఉంటే)తో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం (IDOC) మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 233, పెద్దకల్వల, పెద్దపల్లిలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు 8985336347, 8121252443 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణికి 145 దరఖాస్తులు

**అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**కరీంనగర్, మదర్ న్యూస్ ప్రతి నిధి :**
పాత కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 145 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇక నుండి కొత్త కలెక్టరేట్ లో "ప్రజావాణి "

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చే వారం నుండి నూతన కలెక్టరేట్ (IDOC) మీటింగ్ హాల్ లో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

వచ్చే సోమవారం నుండి నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని, ప్రజావాణి కార్యక్రమం అక్కడే నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## దాసరి ప్రేరేపిత దాడులే.. బీసీలపై కుట్ర

**వ్యక్తులపై దాడులు కాదు.. బీసీ సమాజంపైనే దాడులు**

**పెద్దపల్లిలో విలేకరుల సమావేశంలో నాలుగు బీసీ సంఘాలు నాయకులు**



పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల బీఆర్ఎస్ బీసీ సమావేశంలో జరిగిన ఘటనలను నాలుగు బీసీ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ దాడులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రేరేపితమైనవేనని సంఘాల నాయకులు ఆరోపించారు.మంగళవారం పెద్దపల్లిలోని ఆర్కే గార్డెన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బహుజన ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు తాడూరు శ్రీమన్నారాయణ,జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కందుల సదాశివ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిని రాజేశం మాట్లాడుతూ బీసీలపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

బీసీలపై కేసులు పెట్టడం ఎస్సీ--బీసీల మధ్య సోదరభావాన్ని దెబ్బతీసే ప్రయత్నమని నాయకులు ఆరోపించారు. కేసులు ఉపసంహరించుకోకపోతే జిల్లాలో బీసీ ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీలపై దాడులను అరికట్టేందుకు బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వివిధ బీసీ కుల సంఘాల నాయకులు,ప్రతినిధులు పాల్గొన్నారు.



**పెద్దపల్లి, మదర్ న్యూస్ ప్రతి నిధి :**
బీజేపీ మహిళా మోర్ఛ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా బీజేపీ సీనియర్ నాయకురాలు మాతంగి రేణుకలి నియమితులయ్యారు ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందరావు గారి ఆదేశాల మేరకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు గతంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా ,మహిళా మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలుగా సెంట్రల్ పిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలిగా పని చేశారు ప్రస్తుతం జగిత్యాల జిల్లా మహిళా మోర్చా ఇంచార్జ్ వున్నారు మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నియమితులైన సందర్భంగా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియ సత్వరమే పూర్తి చేయాలి

**పారదర్శకంగా ఎంపిక చేపట్టాలి**

**అర్హుల, అనర్హుల జాబితాను గ్రామపంచాయతీల్లో ప్రదర్శించాలి**

**కరీంనగర్ :** జిల్లాలో అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. భర్తీ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా ఎంపిక చేపట్టాలని సూచించారు.

కరీంనగర్ జిల్లాలో ఇటీవల అంగన్వాడీ టీచర్ల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం రాత్రి జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సీడీపీవోలతో భర్తీకి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 60 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించగా, మొత్తం 2,167 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

**దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు**

భర్తీకి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థుల అర్హతలు, సమర్పించిన ధ్రువపత్రాలు, ఇతర వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనసాగించాలని స్పష్టం చేశారు.

**గ్రామపంచాయతీల్లో జాబితాల ప్రదర్శన**

పరిశీలన అనంతరం అర్హులు, అనర్హులుగా గుర్తించిన అభ్యర్థుల జాబితాలను సంబంధిత గ్రామపంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు వీలుగా జాబితాలను గ్రామపంచాయతీల్లో అతికించాలని సూచించారు.

**ప్రక్రియను వేగవంతం చేయాలి**

అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం పూర్తి చేసి అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియను వీలైనంత త్వరగా ముగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, అర్హతల ప్రామాణిక పరిశీలనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్వో స్వామి, జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి, సీడీపీవోలు పాల్గొన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థిని కోలేటి కనిష్కకు ఐఐటీ మద్రాస్ లో సీటు

పెద్దపల్లి :




గాయత్రి జూనియర్ కళాశాల, పెద్దపల్లి లో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసుకొన్న విద్యార్థిని కోలేటి కనిష్క, ఐఐటి మద్రాస్ నిర్వహించిన ప్రత్యేక ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి బీఎస్సీ డేటా సైన్స్ అండ్ అప్లికేషన్స్ కోర్సులో సీటు సంపాదించింది.

ఈ సందర్భంగా కోలేటి కనిష్క మాట్లాడుతూ, గాయత్రి జూనియర్ కళాశాల అధ్యాపక బృందం అందించిన ప్రత్యేక శ్రద్ధ, నాణ్యమైన బోధన, నిరంతర మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధించగలిగానని పేర్కొంది. తన విజయానికి సహకరించిన అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ గారు కోలేటి కనిష్కను ఘనంగా అభినందించారు. విద్యార్థిని విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల అవసరాలకు అండగా 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్

## తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ బహూకరణ

పెద్దపల్లి :



పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలకు 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ సౌండ్ బాక్స్‌ను బహూకరించారు. పాఠశాలలో నిర్వహించే ప్రార్థనలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడేలా సౌండ్ బాక్స్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలిపాక సంపత్ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలకు అవసరమైన మరిన్ని సౌకర్యాల కోసం కూడా తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

సౌండ్ బాక్స్‌ను బహూకరించిన కౌన్సిలర్ కొలిపాక సంపత్‌కు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అవసరాలను గుర్తించి సౌండ్ బాక్స్ అందించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు కూడా కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య, గంగుల సతీష్, భూతగడ్డ తిరుపతి, వేల్పుల రాజేశం, మౌటం శంకర్, ఆశాలు, వేల్పుల సంతోష్, గంగుల సంతోష్, కొలిపాక రాము, కొలిపాక గంగారాజు తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## హోమియోపతి ఆసుపత్రిలో దుప్పట్లు,పండ్ల పంపిణీ







**ఉప్పల్ :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ, సమర్థవంతమైన పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' లో భాగంగా రామంతాపూర్ హోమియోపతి ఆసుప త్రిలో రోగులకు దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. బీజేపీ మేడ్చల్--మల్కాజ్‌గిరి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరై ఆసు పత్రిలోని రోగులకు స్వయంగా దుప్పట్లు, పండ్లు అందజేశారు. అనంతరం రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలవడం, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం భారతీయ సంస్కృతిలోని సేవా స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. ప్రజాసేవ కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, బాధితులు, నిరుపేదలకు అవసరమైన సమయంలో మానవతా దృక్పథంతో అండగా నిలవడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని 'సేవా సంకల్ప్ అభియాన్' ద్వారా ప్రజలకు మరింత చేరువగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినం దనీయమన్నారు. ఆరోగ్యం, పరిశు భ్రతతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైవే పక్కనే ప్రమాదపు ఉచ్చు!



**జహీరాబాద్**
పట్టణ పరిధిలోని 65వ జాతీయ రహదారి అల్గోల్ బైపాస్ చౌరస్తా సమీపంలో డ్రైనేజీ పైప్‌లైన్‌కు మూత లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. రహదారికి ఆనుకుని ఉన్న తెరిచి ఉన్న గుంతతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో డ్రైనేజీ కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి రక్షణ బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీకి పటిష్టమైన మూత వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం




**ధర్మసాగర్ :**
ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు. ధర్మసాగర్ జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి బి. శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులను పోటీ ప్రపంచానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని సూచించారు. మండల విద్యాధికారి శ్రీదేవి మాట్లాడుతూ విద్యాశాఖ ద్వారా అప్పగించే కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయడంలో ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కె.బి. ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సత్కరించడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందని అన్నారు. పురస్కార గ్రహీతల సహచర ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై వారిని అభినందించారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా విద్యారంగంలో మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పాఠశాల సముదాయ కార్యదర్శులు స్వర్ణలత, భగవాన్ రెడ్డి, ధర్మసాగర్ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, నారాయణగిరి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉమ తదితరులు పాల్గొన్నారు.

## లలిత చికిత్సకు రూ.2 లక్షల అదనపు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ



**ఉప్పల్ :**
జనగామ జిల్లా పెద్దపహాడ్ గ్రామానికి చెందిన రామగిరి లలిత వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2 లక్షల అదనపు ఎల్ఓసీ మంజూరైంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో ఈ ఆర్థిక సహాయం అందింది. లలిత అనారోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ నెల 3న ముఖ్యమంత్రి సహాయనిధి అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో గత నెల 21న మంజూరైన ఎల్ఓసీకి అదనంగా తాజాగా మరో రూ.2 లక్షలు మంజూరు చేశారు. పంజాగుట్టలోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో లలిత చికిత్సకు ఈ మొత్తాన్ని వినియోగించుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో భాగంగా ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ శ్రీను తదితరులు

## ఘనంగా రాకేష్ జైస్వాల్ జన్మదిన వేడుకలు

**- రామమందిరంలో కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ**





**జాంబాగ్ :**
జాంబాగ్ డివిజన్ బీజేపీ మాజీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం గౌలిగూడ రామమందిరంలో జరిగిన వేడుకల్లో రాకేష్ జైస్వాల్‌తో కేక్ కట్ చేయించి,అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. రాకేష్ జైస్వాల్ ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు రాకేష్ జైస్వాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమామహేందర్, లాల్‌సింగ్, బోయిని దర్శన్, పాండు యాదవ్, వెంకటేష్ గౌడ్, కృష్ణ అన్న, నర్సింగ్ ఠాకూర్, సందీప్ జైన్, వెంకట్ రెడ్డి, మహేష్ యాదవ్, బాలాజీ, రాజు యాదవ్ తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పరమేశ్వర్‌రెడ్డికి వినతుల వెల్లువ





**ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ప్రజలు తీసుకు వచ్చిన సమస్యలను సానుకూలంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉప్పల్ గౌడ సంఘం ప్రతినిధులు స్మశానవాటిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన పరమేశ్వర్‌రెడ్డి సుమారు రూ.2 కోట్లతో స్మశానవాటికను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిలుకానగర్‌కు చెందిన సీనియర్ సిటిజన్ల సమస్యలపై బొమ్మగోని దాస్‌గౌడ్‌తో పాటు పలువురు ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. వారి సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. చిలుకానగర్ డివిజన్ ఆనంద్‌నగర్ కాలనీవాసులు సీసీ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన పరమేశ్వర్‌రెడ్డి మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా చొరవ చూపారు. హెచ్ఎంటీ నగర్‌లో నిర్వహించనున్న శ్రీనివాస కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కమిటీ అధ్యక్షుడు ఏటు జెడ్ శ్రీనివాస్‌రెడ్డి,ఇతర ప్రతినిధులు పరమేశ్వర్‌రెడ్డిని ఆహ్వానించారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని ఆయన తెలిపారు. అలాగే ఉప్పల్ శ్రీ మహంకాళి దేవాలయ ప్రతినిధులు, ఓల్డ్ రామంతాపూర్ ఆనంద్‌నగర్ యంగ్‌మెన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అమ్మవారి మండపం ప్రతినిధులు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పరమేశ్వర్‌రెడ్డిని ఆహ్వానించారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి నిరంతరం కృషి

## పోరెడ్డిపల్లిలో అనుమతులు లేకుండా చెట్ల నరికివేత

**-అనుమతులు లేకుండా చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోవాలి**
**-పోరెడ్డిపల్లిలో పంచాయతీ చెట్ల తొలగింపుపై గ్రామస్థుల ఆగ్రహం**
**-నరికేది ఒకరోజు..తీర్మానం చేసేది మరోరోజు..!**





**కోహెడ :**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పోరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ ఆధీనంలోని పచ్చని చెట్లను ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా నరికివేయడంపై గ్రామస్థులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెట్లను నరికివేసి తరలించడంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీకి చెందిన లేదా ప్రభుత్వ భూముల్లో ఉన్న చెట్లను తొలగించాలన్నా, వేలం వేయాలన్నా సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అయితే పోరెడ్డిపల్లిలో ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండానే చెట్లను నరికివేసి తరలించినట్లు ఆరోపిస్తున్నారు. దీంతో పంచాయతీ ఆస్తికి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున మొక్కలు నాటుతుండగా, మరోవైపు ఏళ్ల తరబడి పెరిగిన నీడనిచ్చే చెట్లను స్వార్థ ప్రయోజనాల కోసం నరికివేయడం ఎంతవరకు సమంజసమని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. చెట్లను నరికివేసిన ఘటనపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

**నరికేది ఒకరోజు.. తీర్మానం చేసేది మరోరోజు..!**

ఈ వ్యవహారంలో చెట్లను ఒకరోజు నరికివేసి, వాటి నరికివేతకు సంబంధించిన తీర్మానం మరోరోజు చేయడం మరింత అనుమానాలకు తావిస్తోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముందుగా నరికివేత జరిగి, ఆ తర్వాత తీర్మానం చేయడం వెనుక ఉన్న కారణాలను అధికారులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలను పక్కనపెట్టి పంచాయతీ ఆస్తిని తరలించినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్, డివిజనల్ అటవీ శాఖాధికారి, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి పోరెడ్డిపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, చెట్ల నరికివేతకు సంబంధించిన అనుమతులు, తీర్మానాలు, ఇతర పత్రాలను పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అక్రమంగా చెట్లను నరికివేసినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## త్రిలోక్ కొత్తపల్లికి ఎమ్మెల్యే బండారు సత్కారం

**-జపాన్‌లో 1,800 కి.మీ. సైకిల్ యాత్ర**



**ఉప్పల్ :**
కాప్రా--ఈసీఐఎల్‌కు చెందిన యువ అథ్లెట్ త్రిలోక్ కొత్తపల్లి జపాన్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ సైకిల్ యాత్రలో భారత్ తరఫున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి త్రిలోక్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. జపాన్‌లో అక్టోబర్ 9 నుంచి 20 వరకు నిర్వహించనున్న 2026 కాంటినెంట్ 2 కాంటినెంట్ 4 క్యాన్సర్ ఆసియా పసిఫిక్ సైకిల్ యాత్రలో ఆరు దేశాలకు చెందిన 58 మంది రైడర్లు పాల్గొంటున్నారు. సుమారు 1,800 కిలోమీటర్ల మేర జరిగే ఈ యాత్ర ద్వారా క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు చికిత్స, పరిశోధనలకు మద్దతుగా నిధులు సమీకరించనున్నారు. త్రిలోక్ బృందం--3లో భాగంగా అక్టోబర్ 12 నుంచి 14 వరకు ఉఏదా, నాగానో నుంచి గిఫు వరకు సైకిల్ యాత్రలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాప్రా ప్రాంతానికి చెందిన యువకుడు అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో భారత్ తరఫున పాల్గొనడం గర్వకారణమన్నారు. క్రీడలు, ఫిట్‌నెస్‌తో పాటు క్యాన్సర్ అవగాహన కోసం త్రిలోక్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. క్యాన్సర్ పరిశోధన, రోగుల సంరక్షణ కోసం త్రిలోక్ వ్యక్తిగతంగా రూ.లక్ష నిధులను సమీకరించారు. భారతదేశానికి చెందిన సీ2సీ4సీ రైడర్ల బృందం కలిసి సుమారు రూ.12 లక్షల నిధులను సమీకరించింది. ఈ నిధులను ముంబైలోని టాటా మెమోరియల్ ఆసుపత్రిలో క్యాన్సర్ పరిశోధన, రోగుల సంరక్షణకు వినియోగించనున్నట్లు తెలిపారు. త్రిలోక్‌ను అభినందిస్తూ జపాన్ సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కాప్రా--ఈసీఐఎల్ నుంచి జపాన్ వరకు సాగుతున్న త్రిలోక్ సైకిల్ ప్రయాణం యువతకు క్రీడలు, ఫిట్‌నెస్, సామాజిక సేవ పట్ల స్ఫూర్తినిచ్చేలా నిలుస్తుందని వారు పేర్కొన్నారు,కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎల్ఎన్. కొత్త రామారావు, జి. అంజయ్య, సీనియర్ టీఆర్ఎస్ నాయకుడు నీలం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన శానిటేషన్ వర్కర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**-మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన**



**ఉప్పల్ :**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాచారం డివిజన్ శానిటేషన్ వర్కర్ నాగారం నరసింహను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. అక్టోబర్ 2న ఉదయం విధుల్లో భాగంగా హబ్సిగూడలో రోడ్డు శుభ్రం చేస్తున్న నరసింహను అకస్మాత్తుగా వచ్చిన ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే కుటుంబ సభ్యులు, సిబ్బంది ఆయనను సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి నరసింహను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం నరసింహ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయను కలిసి నరసింహకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నాగారం బాబు, ఎస్ఎఫ్ఏ ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా...



**అన్నపురెడ్డిపల్లి :**
అశ్వారావుపేట(నియోజకవర్గం), అన్నపురెడ్డిపల్లి(మండలం), మర్రి గూడెం(గ్రామం)లో మిరియాల కృష్ణ,మనవరాలి అన్నప్రాసన వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం స్థానిక నాయకులతో ఆత్మీయంగా మాట్లాడుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, లక్ష్మణ్ రావు, భారత రాంబాబు, విరబోయిన వెంకటేశ్వర్లు, వీరబోయిన అప్పారావు, వాడే రాంబాబు, సన్నెపల్లి సుధాకర్, బోయినపల్లి గోపినాథ్, చల్లా రాంబాబు, సోడియం కార్తీక్, తదితరులు ఉన్నారు.

## రెడ్డి సంఘం కార్యదర్శికి ఘన సన్మానం..

**భాస్కర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన వివేకానంద నగర్**

**మిత్రులు సామాజిక సేవలో ముందుండాలని ఆకాంక్ష..**



**కూకట్పల్లి :**
తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యదర్శి ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డికి వివేకానంద నగర్ మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానం చేశారు. కూకట్‌పల్లి పరిధిలోని వివేకానంద నగర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డిని అభినందిస్తూ వివేకానంద నగర్‌కు చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు, సంఘం అభివృద్ధికి చేస్తున్న కృషిని వారు అభినందించారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సేవాభావాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం ద్వారా సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, యువతను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన భాస్కర్ రెడ్డి తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను సన్మానించిన మిత్రులు, శ్రేయోభిలాషుల ప్రేమాభిమానాలు మరింత బాధ్యతను పెంచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్రీనివాస్, షేక్ భాష, రాములు, కృష్ణ తదితరులు పాల్గొని భాస్కర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## సుజాతనగర్‌లో గ్రామపంచాయతీ పేర్ల మార్పుపై ప్రశ్నలు....?

**కార్పొరేషన్ ఏర్పడినా మారని గ్రామపంచాయతీ పేర్లు..!**

**సుజాతనగం :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్,కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి సుజాతనగర్ మండలంలోని పలు గ్రామపంచాయతీలు విలీనం అయినప్పటికీ ఆయా ప్రాంతాల్లో ఇప్పటికీ పాత గ్రామపంచాయతీ పేర్లు కొనసాగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. కార్పొరేషన్ ఏర్పాటు అనంతరం పరిపాలనా పరంగా మార్పులు వచ్చిన నేపథ్యంలో గ్రామపంచాయతీల పేర్లు కార్యాలయాల వివరాలు అధికారిక రికార్డులు సైన్‌బోర్డులు తదితర అంశాలను కూడా కొత్త పరిపాలనా విధానానికి అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం సుజాతనగర్ నర్సింహసాగర్ కొమిటిపల్లి నిమ్మలగూడెం లక్ష్మీదేవిపల్లి మంగపేట నాయకులగూడెం గ్రామపంచాయతీలు కొత్తగూడెం కార్పొరేషన్‌లో భాగంగా ఉన్నట్లు అధికారిక/వార్తా నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే ప్రశ్న ఏమిటంటే కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత కూడా గ్రామపంచాయతీ పేర్లు ఎందుకు కొనసాగుతున్నాయి. అధికారిక రికార్డులు సైన్‌బోర్డులు ఎప్పుడు మారుస్తారు. ప్రజలకు స్పష్టత కల్పించేందుకు అధికారులు చర్యలు ఎప్పుడు చేపడతారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని సుజాతనగర్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## శివశంకర్ కాలనీలో ఘనంగా సయ్యద్ అహ్మద్ కబీర్ షా ఉర్స్ ఉత్సవాలు

**- హిందూ-ముస్లిం ఐక్యతకు,గంగా-జమునా తెహజీబ్‌కు ప్రతీకగా ఉర్స్ వేడుకలు**



**కూకట్పల్లి ;**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్ కాలనీలో కొలువైన హజ్రత్ సయ్యద్ అహ్మద్ కబీర్ షా వారి వార్షిక ఉర్స్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దర్గా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ ఉర్స్ ఉత్సవాలకు ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, సనత్‌నగర్ మాజీ డివిజన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూతాడి రాములు ముఖ్య అతిథులుగా హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా పెద్దలు ఆరిఫ్ భాయ్ వారిని ఆహ్వానించి ఉత్సవాల విశేషాలను వివరించారు. అనంతరం పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. హిందూ--ముస్లింలు అన్నదమ్ములుగా కలిసి మెలిసి ఉర్స్ ఉత్సవాలను జరుపుకోవడం మన ప్రాంతంలోని మతసామరస్యానికి నిదర్శనమని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యతతో పండుగలు జరుపుకోవడం హైదరాబాద్ నగర ప్రత్యేకతగా పేర్కొన్నారు. సయ్యద్ అహ్మద్ కబీర్ షా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉర్స్ సందర్భంగా దర్గా పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత సామరస్యం, సోదంభావం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచిన ఈ ఉత్సవాలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అఫ్జల్ జావేద్ అమీర్, దర్గా కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, శివశంకర్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉర్స్ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు దర్గా నిర్వాహకులు, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహనకు ప్రాధాన్యం

**- ఎన్నికల ప్రక్రియ,ఓటరు నమోదు**

**-ఓటింగ్ విధానంపై చర్చ**

**- ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్**




**కూకట్పల్లి :**
రానున్న రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్ నగర్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్లలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శేరిలింగం పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామమోహన్ రెడ్డితో పాటు పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ కూడా కార్యక్రమంలో పాల్గొని ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఓటరు నమోదు ప్రక్రియ, ఓటు హక్కు వినియోగించుకునే విధానం, ఓటింగ్ ప్రక్రియ తదితర అంశాలపై నాయకులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకోవడం, తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరంపై చర్చించారు. అలాగే పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ సంబంధిత అంశాలు, విద్యారంగ సమస్యలు, యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై నాయకులు పరస్పరం చర్చించారు. పట్టభద్రుల సమస్యలను ఎన్నికల వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎన్నికల ప్రక్రియపై ప్రతి అర్హత కలిగిన ఓటరుకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కు గురించి తెలుసుకుని, ఎన్నికల ప్రక్రియలో చురుకుగా భాగస్వామి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు నమోదు నుంచి ఓటింగ్ వరకు ప్రతి అంశంపై ప్రజలకు సరైన సమాచారం అందించడం ద్వారా ఎన్నికలపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి వి. జగదీశ్వర్ గౌడ్, సామ రామమోహన్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలోని బృందం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జారె

**విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా...**

**ఇంటింటికి వెళ్లి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జారే..**







**అశ్వారావుపేట :**
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, దమ్మపేట మండలంలోని పట్వారిగూడెం జగ్గారం నాగుపల్లి గ్రామపంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. పట్వారిగూడెం గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కొండా వెంకటలక్ష్మి, కుటుంబానికి నాగుపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మారగాని విజయ, కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన ఒక్కొక్కటి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం పట్వారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గోళ్ల నారాయణని పరామర్శించారు. టీఎం గుంపు గ్రామంలో కంటి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వగ్గెల ముత్యాలరావు ని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బూరుగుగుంపు గ్రామంలో కిందపడటంతో చేయి విరిగిన వార్డు సభ్యురాలు సోయం బాలనాగమణి ని పరామర్శించారు. నాగుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే అందజేశారు. మారగాని నాగేశ్వరరావు, మట్టా రమణ, ఊకే రాజేష్, బొబ్బిలి శ్రీనివాసరావుకి మంజూరైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్, డిఈ బద్రుపవార్, ఏడీఈ వెంకటరత్నశ్రీ, ఏఈ రమేష్, ఎల్ఐలు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ఎస్ఎల్ఐ రత్నాజీ, బూర్గుల ప్రసాద్, సర్పంచులు కూరం అర్జున్ రావు, వంకా జానకి రాముడు, ఇస్లావత్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసం శ్రీనివాసరావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కుంపటి వేణు, ఎస్ వెంకట్రావు, వాడె మారగాని నాగేశ్వరరావు, వెలివెల శ్రీను, తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే యువతే దేశ ప్రజాస్వామ్యానికి బలం

**యువత ప్రశ్నలకు ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి**

**ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర**

**ఉప్పల్ :**
ప్రశ్నించే యువతే దేశ ప్రజాస్వామ్యానికి బలమని ,యువత,విద్యార్థుల ప్రశ్నలకు ప్రభుత్వాలు సమాధా నం చెప్పాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ జాతీయ సమితి సమావే శాలు 5,6 తేదీల్లో ముంబాయి లోని కామ్రేడ్ భూపేష్ గుప్తా భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరు ధర్మేంద్ర మాట్లాడు తూ, దేశంలో విద్యార్థులు, యువతలో పెరుగుతున్న ప్రశ్నించే తత్వాన్ని స్వాగతించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై ప్రశ్నించ డం, ఎన్నికల వ్యవస్థ, విద్య, ఉద్యోగాలు, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కులపై వివరణ కోరడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని తెలిపారు. ఇటీవల ఓటర్ల జాబితాల మార్పులపై యువత,విద్యార్థులు నిర్వహిస్తున్న నిరసనలు కూడా ప్రజాస్వామ్య సంస్థల పారదర్శకతపై కొనసాగుతున్న ప్రజా చర్చను ప్రతిబింబిస్తున్నాయన్నారు. ప్రశ్నించే యువతను అణచివేయడం కాదని, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు. దేశ యువతకు కావాల్సింది కేవలం నినాదాలు, ప్రచార కార్యక్రమాలు కాదని, నాణ్యమైన విద్య, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, గౌరవప్రదమైన ఉపాధి, పేపర్ లీక్‌లకు శాశ్వత పరిష్కారం, సామాజిక సమానత్వం, శాస్త్రీయ దృక్పథం, స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కు, రాజ్యాంగ సంస్థల పారదర్శకత అని వారు పేర్కొన్నారు. 2026లో 15--29 ఏళ్ల యువత నిరుద్యోగిత

Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993